# S.S.C. MINIMUM STUDY MATERIAL

## SOCIAL STUDIES - Paper - II
## (Geography & Economics)
### (Telugu Medium)

## GEOGRAPHY

## 1. ఉనికి మరియు క్షేత్రీయ అమరిక

**1 మార్కు ప్రశ్నలు :**

1. మెక్ మోహన్ రేఖ అనగా నేమి ? *(మార్చి 99, 01, జూన్ 03, 10, మార్చి 06, జూన్ 06)*

జ. భారతదేశం, చైనా మధ్య గల విభజన రేఖను మెక్ మోహన్ రేఖ అంటారు.

2. ఉపఖండం అనగా నేమి ? *(జూన్ 01)*

జ. భౌతిక, సాంఘిక, సాంస్కృతిక తారతమ్యాల, విశిష్ఠ లక్షణాలు గల దేశాన్ని ఉపఖండం అంటారు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశం ఉపఖండంగా ఏల పిలువబడుతుంది ? *(జూన్ 09, మార్చి 00, 06, 09)*

జ. 1) ప్రపంచంలో విస్తీర్ణ పరంగా ఏడవ స్థానం, జనాభా పరంగా రెండవ స్థానంలో ఉంది.

2) విభిన్న జాతులు, విభిన్న మతాలు గలవు.

3) విభిన్న రకాల శీతోష్ణ స్థితులు గలవు.

4) ఆచార సంప్రదాయాలు, సంస్కృతిలోను విభిన్నత్వం కనబడుతుంది.

5) భౌగోళిక విస్తీర్ణం, విశిష్ఠ లక్షణాల దృష్ట్యా భారతదేశం ఉపఖండంగా పిలువబడుతుంది.

2. భారతదేశానికి ఆ పేరు ఎలా వచ్చింది ? *(మార్చి 05)*

జ. పూర్వం ఈ దేశాన్ని పరిపాలించిన భరతుని పేరు మీదుగా ఈ దేశానికి భారతదేశం అని పేరు వచ్చింది.

3. భారతదేశం ఉనికిని తెల్పండి, విస్తీర్ణ దృష్ట్యా ప్రపంచంలో భారతదేశం ఏ స్థానంలో వుంది ? *(జూన్ 02, 05, మార్చి 10)*

జ. భౌగోళికంగా $8^o4^| - 37^o6^|$ ఉత్తర అక్షాంశములకు, $68^o7^| - 97^o25^|$ తూర్పు రేఖాంశముల మధ్య విస్తరించి యున్నది. ప్రపంచంలో విస్తీర్ణంలో భారతదేశం ఏడవ స్థానంలో ఉంది.

4. భారత సరిహద్దు ప్రాంతంలోని చిట్టచివర ప్రదేశాలు ఏవి ? *(మార్చి 02, జూన్ 10)*

జ. 1) ఉత్తరాన – హిమాలయాలు.

2) దక్షిణాన – కన్యాకుమారి.

3) పశ్చిమాన – చిత్తడి నేలలు గల రాణా ఆఫ్ కచ్.

4) తూర్పున – దట్టమైన అడవులు గల అరుణాచల్ ప్రదేశ్.

5. మన దేశంలో కోస్తా ప్రాంతం గల రాష్ట్రాలు ఎన్ని ? అవి ఏవి ? *(మార్చి 03, జూన్ 06)*

జ. కోస్తా ప్రాంతం గల రాష్ట్రాలు తొమ్మిది. అవి : గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్నాటక, కేరళ, చెన్నై, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్.

**4 మార్కుల ప్రశ్న :**

1. ఉపఖండం అనగా నేమి ? భారతదేశం ఉపఖండంగా ఎందుకు పిలువబడుతుంది ?

*(మార్చి 00, 05, 07, 10, జూన్ 10, 07, 02)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. గ్రీనిచ్ ______________ నగర సమీపంలో ఉంది. (లండన్) *(మార్చి 06, 07)*
2. గ్రీనిచ్ కాలానికి, భారత ప్రామాణిక కాలానికి తేడా ______________ (5 ½ గం॥) *(మార్చి 05, 07)*
3. భూమధ్య రేఖకు అతి దగ్గరగానున్న భారతదేశపు దీవి ______________ (గ్రేట్ నికోబార్) *(మార్చి 01, 03, 09, జూన్ 01)*
4. గోవా రాష్ట్ర రాజధాని ______________ (పనాజి) *(మార్చి 06)*
5. దేశంలో మొదటిగా సూర్యోదయం పొందు రాష్ట్రం ______________ (అరుణాచల్ ప్రదేశ్) *(జూన్ 09, మార్చి 01, మార్చి 07)*
6. ఆంధ్రప్రదేశ్ తీరరేఖ పొడవు ______________ (972 కి.మీ.) *(మార్చి 09, జూన్ 02)*
7. భారతదేశాన్ని, శ్రీలంకను ______________ వేరు చేస్తున్నవి (పాక్ జలసంధి, మన్నారు సింధుశాఖ) *(మార్చి 01, 09, 10, జూన్ 03)*
8. విస్తీర్ణంలో అతిపెద్ద రాష్ట్రం ______________ (రాజస్థాన్) *(జూన్ 06)*
9. మూడు సముద్రాల కలయిక గల రాష్ట్రం ______________ (తమిళనాడు)*(జూన్ 10, మార్చి 09)*
10. భారతదేశపు కాల నిర్ణయ ప్రామాణిక రేఖాంశము ______________ (82½° తూర్పు రేఖాంశం) *(జూన్ 10)*

## 2. భౌతిక రూపురేఖలు - నిమ్నోన్నతాలు, పరీవాహం

**1 మార్కు ప్రశ్నలు :**

1. డూన్ అనగా నేమి ? *(మార్చి 02, 07, 00, జూన్ 05, 09)*

జ. హిమాచల్ పర్వతాలను, శివాలిక్ కొండలను వేరు చేస్తు విచ్ఛిన్న వరుసలలో, సన్నని, సమతల భూతలం గల దైర్ఘ్య లోయలను డూన్ అంటారు. ఉదా : డెహ్రాడూన్, పాట్లిడూన్, కోట్లిడూన్.

2. కనుమ అనగా నేమి ? *(మార్చి 05, 09, అక్టోబర్ 99, జూన్ 07, 03)*

జ. హిమాలయాలలోని సహజ మార్గాలుగా ఉపయోగపడే కొండలను కనుమ అంటారు. ఉదా : కారకోరం, నాతూల, షిప్కిలా మొ॥.

3. భాబర్ అనగా నేమి ? *(ఏప్రిల్ 08)*

జ. శివాలిక్ కొండల పాదాల చెంత విసనకర్ర ఆకారంలో నదులచే నిక్షేపించబడిన గులక రాళ్ళతో కూడిన సచ్ఛిద్ర మండలంను భాబర్ అంటారు.

4. భంగర్ అనగా నేమి ? *(మార్చి 07)*

జ. ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మైదానాలు.

5. ఖాదర్ అనగా నేమి ?

జ. ఆధునిక కాలంలో ఏర్పడిన ఒండలి మైదానాలు.

6. టెరాయి అనగా నేమి ? *(జూన్ 04)*

జ. భాబరు నుండి వచ్చిన నీటితో ఏర్పడిన బురద లాంటి చిత్తడి ప్రాంతంను టెరాయి అందురు.

7. 'రే' (లేదా) కల్లార్ అనగా నేమి ?

జ. ఉత్తర ప్రదేశ్, హర్యానాల లోని శుష్క ప్రదేశాలలో గల చవుడు, లవణీయ, స్ఫటికీయ భూభాగాలను 'రే' (లేదా) కల్లార్ అంటారు.

8. పశ్చిమంగా ప్రవహించే నదులు ఏవి ? *(మార్చి 03, జూన్ 10)*

జ. నర్మద, తపతి, సింధు, మాహి, సబర్మతి మొ॥.

**2 మార్కుల ప్రశ్న :**

1. హిమాలయాలలోని ఎనిమిది ముఖ్య శిఖరాలు పేర్కొనుము. *(మార్చి 03, జూన్ 10)*

జ. ఎవరెస్ట్, కాంచనగంగ, మకాలు, నందాదేవి, నంగప్రభాత్, అన్నపూర్ణ మొ॥.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. హిమలయాల ప్రాముఖ్యతను వివరించండి. *(మార్చి 01, 09, జూన్ 00, 01, 06)*
2. తూర్పు తీరమైదానం, పశ్చిమ తీరమైదానముల తారతమ్యంను వ్రాయుము. *(మార్చి 01, 04)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. భారత ద్వీపకల్పమందు ఎత్తయిన శిఖరం ______________ (అనైముడి) *(జూన్ 03, 06)*
2. హిమాద్రికి దక్షిణంగా ______________ పర్వతశ్రేణి గలదు (హిమాచల్) *(మార్చి 99)*
3. $K_2$ శిఖరం ______________ శ్రేణిలో గలదు. (కారకోరం) *(మార్చి 04)*
4. పురాతన ఒండ్రుమట్టిని ఇలా పిలుస్తారు ______________ (భంగర్) *(మార్చి 07)*
5. పగులు లోయ గుండా ప్రవహించునది ______________ (నర్మద) *(మార్చి 10, 01)*
6. నీలగిరి కొండల్లోని ఎత్తయిన శిఖరం ______________ (దొడబెట్ట) *(జూన్ 10, మార్చి 00)*
7. అతిపురాతన పర్వతాలు ______________ (ఆరావళి పర్వతాలు) *(జూన్ 07)*
8. నేడు హిమాలయాలు ఉన్న భూభాగంలో ఒకప్పుడు ______________ సముద్రం ఉండేది. (టెథిస్) *(మార్చి 05)*
9. టెరాయి అనగా ______________ (చిత్తడి ప్రాంతం) *(మార్చి 06)*
10. నీలగిరి కొండలలో ఎత్తయిన శిఖరం ______________ (దొడబెట్ట) *(మార్చి 04)*
11. బంగ్లాదేశ్‌లో గంగానది ______________ గా పిలువబడుతున్నది (పద్మావతి) *(జూన్ 02)*
12. భారతదేశంలో ఎత్తయిన శిఖరం ______________ ($K_2$) *(జూన్ 04)*
13. పామీరు పీఠభూమి ______________ మండలంలో వుంది. (ట్రాన్స్ హిమాలయ) *(మార్చి 01)*
14. ద్వీపకల్పంలో రెండవ పెద్ద నది ______________ (కృష్ణా) *(మార్చి 08)*
15. హిమాలయాలు ప్రపంచంలో అతి తరుణ ______________ పర్వతాలు (ముడుత) *(మార్చి 03)*

# 3. శీతోష్ణస్థితి

**1 మార్కు ప్రశ్నలు :**

1. రుతుపవనం అనగా నేమి ? *(మార్చి 02, జూన్ 01)*

జ. భారతదేశం, హిందూ మహాసముద్రాల మధ్య రుతువులను అనుసరించి వీచే పవనాలను రుతుపవనాలు అంటారు.

2. కరువును నిర్వచించుము ? *(మార్చి 10, ఏప్రిల్ 08, జూన్ 03)*

జ. సామాన్య వర్షపాతంలో 75% కన్నా తక్కువ వర్షపాతం ఉండే స్థితిని కరువు అంటారు.

3. తీవ్రమైన కరువును నిర్వచించుము ?

జ. సామాన్య వర్షపాతంలో 50% కన్నా తక్కువ వర్షపాతం ఉండే స్థితిని తీవ్రమైన కరువు అంటారు.

4. భారతదేశంలో ఎన్ని కాలాలు ఉన్నవి ? అవి ఏవి ? *(మార్చి 01, జూన్ 01, 07, 08)*

జ. దేశంలో కాలాలు నాలుగు. అవి : శీతా కాలం, వేసవి కాలం, నైరుతి రుతిపవన కాలం, ఈశాన్య రుతుపవన కాలం.

5. శీతోష్ణస్థితి వర్గీకరణలో అనుసరించే రెండు ముఖ్య పద్ధతులు ఏవి ? *(మార్చి 03)*

జ. కొప్పెన్ పద్ధతి, థార్న్ ద్వైట్ పద్ధతి.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. రుతుపవన ఆరంభం అనగా నేమి ? *(జూన్ 08, మార్చి 02, 04, 09)*

జ. వేసవి కాలంలో ఉష్ణోగ్రతల వలన వాయవ్య, గంగా మైదాన ప్రాంతాలలో అల్పపీడన వ్యవస్థ ఏర్పడుతుంది.

భూమధ్య రేఖ నుండి వచ్చే ఈ తేమ పవనాలు హిందూ మహాసముద్రం పైగా ఈ అల్పపీడనం వైపు ఆకర్షింపబడుతాయి.

ఈ సముద్ర ప్రభావిత గాలులు గాలి ప్రసరణలో చిక్కుకొని ప్రచండమైన ఉరుములు మెరుపులతో అకస్మాత్తుగా సంభవించే వర్షమును రుతుపవన ఆరంభం అంటారు.

2. శీతోష్ణస్థితి వర్గీకరణలో అనుసరించే రెండు ముఖ్యమైన పద్ధతులు ఏవి ? *(మార్చి 03, ఏప్రిల్ 08)*

జ. శీతోష్ణస్థితి వర్గీకరణలో రెండు ముఖ్యమైన పద్ధతులు అనుసరిస్తున్నారు. అవి :

కొప్పెన్ పద్ధతి : నెలసరి ఉష్ణోగ్రత, వర్షపాత విలువల ఆధారంగా కొప్పెన్ శీతోష్ణస్థితిని వర్గీకరించెను.

థార్న్‌థ్వైట్ పద్ధతి : జల సంతులన భావన ఆధారంగా థార్న్‌థ్వైట్ వర్గీకరించెను.

**4 మార్కుల ప్రశ్న :**

1. భారతదేశంలో రుతుపవన విధానం వివరించండి. *జూన్ 10, మార్చి 06)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. దేశంలో కరువు తాండవించే జిల్లాలు ______________ (72) *(మార్చి 04)*

2. "మౌసమ్" అను పదం ______________ భాషకు చెందినది (అరబిక్) *(మార్చి 07, 10)*

3. భారతదేశంలో ______________ రుతుపవనాల వల్ల అధిక వర్షపాతం సంభవిస్తుంది.
(నైరుతి రుతుపవనాలు) *(జూన్ 04, మార్చి 06, 09, జూన్ 03, అక్టోబర్ 99)*
4. దేశంలో అత్యల్ప వర్షపాతం పొందే ప్రాంతం ______________ (జైసల్మీర్) *(మార్చి 05)*
5. జాతీయ వరద నియంత్రణ కార్యక్రమం ప్రవేశపెట్టిన సం॥ ______________ (1954) *(జూన్ 05, 10)*
6. భారతదేశంలో తీవ్రమైన కరువు సంభవించిన సం॥ ______________ (1987) *(జూన్ 01)*
7. భారతదేశంలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతం ______________ (ద్రాస్) *(జూన్ 05, 08)*
8. ఈశాన్య రుతుపవనాల వలన ______________ తీరంలో చెప్పుకోదగినంత పరిమాణంలో వర్షం కురుస్తుంది. (తమిళనాడు) *(మార్చి 03)*
9. రుతుపవన ఆరంభం మొదటిగా ______________ తీర ప్రాంతాలలో జరుగుతుంది. (కేరళ) *(మార్చి 08)*
10. DPAP అనగా ______________ కరువుకు గురియగు ప్రాంతాల ప్రణాళిక. *(మార్చి 10)*

## 4. సహజ ఉద్భిజ్జ సంపద

**1 మార్కు ప్రశ్న :**

1. అటవీ ఆధార పరిశ్రమలు నాల్గింటిని పేర్కొనుము.
*(మార్చి 06, జూన్ 06, మార్చి 10, జూన్ 08, మార్చి 02, జూన్ 01)*

జ. కాగితం, కర్రగుజ్జు, అగ్గిపెట్టెలు, లక్క, జిగురు, హస్తకళలు మొ॥

**2 మార్కుల ప్రశ్న :**

1. అడవుల ఆర్థిక ప్రాముఖ్యత ఏమి ? *(జూన్ 09, 00, మార్చి 07)*

జ. 1) వర్షానికి మూలాధారం.
2) జలగ్రాహక ప్రాంతాలలో మృత్తికా సంరక్షణ కొరకు.
3) లక్క, రబ్బరు, జిగురు, కలప, కర్రగుజ్జు లాంటి వాణిజ్య విలువలు గల ఉత్పత్తులు లభిస్తాయి.
4) పర్యావరణ సమతుల్యతను కాపాడును.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశంలో అడవుల విస్తరణ వాని ఆర్థిక ప్రాధాన్యతను వివరించండి ? *(మార్చి 00, 03, 04, 07)*
2. భారతదేశంలో అడవులను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత రాయండి ? *(జూన్ 01)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. మన దేశంలో అడవుల విస్తీర్ణత ______________ (20.5%) *(జూన్ 01, 09)*
2. ఆవరణ సమతుల్యత కాపాడటానికి ______________ శాతం భూమిలో అడవులుండాలి. (33%) *(జూన్ 04)*
3. మడ అడవులను ______________ అడవులు అంటారు (సుందర వనాలు) *(మార్చి 03, 05)*

4. జాతీయ అటవీ విధానం ప్రవేశపెట్టిన సం॥ ____________ (1952) *(మార్చి 07)*
5. అత్యధికంగా అటవీ భూమి గల రాష్ట్రం ____________ (మధ్యప్రదేశ్) *(జూన్ 10, 02)*
6. ____________ వృక్షాల పేరు మీదుగా సుందర వనాలు అంటారు. (సుందరి) *(జూన్ 08)*
7. ____________ అడవులలో మంచి గంధం వృక్షాలు ఎక్కువ. (కర్నాటక) *(మార్చి 09)*
8. ఉప్పునీటి, మంచినీటి తీర ప్రాంతాలలో ____________ అడవులు గలవు. (మడ) *(మార్చి 01)*
9. ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవులు ____________ లో ఉన్నాయి. (హిమాలయాలు) *(మార్చి 08)*
10. సుందరవనాలు (మడ అడవులు) ____________ రాష్ట్రంలో ఎక్కువ. (పశ్చిమ బెంగాల్)
11. ____________ అడవులలో టేకు వృక్షాలు ప్రబలంగా ఉన్నవి. (ఉష్ణమండల తేమతో కూడిన ఆకురాల్చు అడవులు)

## 5. మృత్తికలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. మృత్తికా క్రమక్షయం అనగా నేమి ? *(మార్చి 08, జూన్ 01)*

జ. మెత్తని సారవంతమైన మృత్తికల పైపొర కొట్టుకు పోవడాన్ని మృత్తికా క్రమక్షయం అంటారు.

2. పటక్రమక్షయం అనగా నేమి ? *(మార్చి 05)*

జ. అధిక వర్షపాతం, వరదలు కారణంగా మృత్తికలు పొరలు, పొరలుగా కొట్టుకుపోవడం.

3. మృత్తికా క్రమక్షయం వలన కలుగు ముఖ్య పరిణామాలు ? *(మార్చి 99, జూన్ 05)*

జ. భూమి ఎడారిగా మారటం, ప్రధాన జలాశయాలలో పూడిక అధికంగా చేరుట.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. మృత్తికా క్రమక్షయం అనగా నేమి ? మృత్తికా క్రయక్షయ కారకాలు ఏవి ? *(మార్చి 01, 09, జూన్ 07, 10, 02, అక్టోబర్ 99)*

జ. సహజ కారకాల వలన మెత్తని సారవంతమైన మృత్తికల పైపొర కొట్టుకుపోవడాన్ని మృత్తికా క్రమక్షయం అంటారు.

కారకాలు : ప్రవాహజలం, గాలి, మానవులు, జంతువులు.

2. ఒండ్రు మృత్తికల లక్షణాలు ఏమిటి ? *(మార్చి 03, జూన్ 07)*

జ. 1) నదులు మెత్తని రేణుయుత అవక్షేపాలు నిక్షేపించుట ద్వారా ఏర్పడును.

1) సున్నపురాయి, పొటాష్ సమృద్ధిగా నైట్రోజన్ జీవసంబంధ పదార్థాలు తక్కువగా వుంటాయి.

1) ప్రాచీన ఒండలిని భంగర్‌లు అని ఆధునిక ఒండలిని ఖాదర్‌లు అంటారు.

**4 మార్కుల ప్రశ్న :**

1. ముఖ్యమైన మృత్తికా సంరక్షణ పద్ధతులు ఏవి ? *(జూన్ 00, మార్చి 02, 04)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. ఫ్రీ కార్బనేటులు లోపించి యుండు నేలలు ____________ (ఎర్రనేలలు) *(మార్చి 00, 06)*
2. ప్రాచీన ఒండలి మైదానాలను ____________ అంటారు. (భంగర్) *(మార్చి 03, 05)*

3. ______________ నేలలు బంకమన్ను ఎక్కువ కలిగి తేమను నిల్వ ఉంచుకొనే శక్తి ఎక్కువ (నల్లరేగడి నేలలు) *(మార్చి 01, జూన్ 07)*
4. ______________ మృత్తికలను ఉష్ణమండల చెర్నొజెమ్‌లు అంటారు (నల్లరేగడి) *(జూన్ 01, 04)*
5. చంబల్ నదీ ప్రాంతంలో ______________ క్రయక్షయం ఎక్కువ. (అవనాళికా) *(జూన్ 03)*
6. సాధారణంగా పరిణిత చెందని మృత్తికలు ______________ ప్రాంతంలో ఉండును. (పర్వత) *(జూన్ 05)*
7. గిరిజన వ్యవసాయాన్ని ______________ అంటారు (విస్థాపన / పోడు) *(మార్చి 00, 03)*
8. మెత్తని రేణుయుత అవక్షేపాలు నిక్షేపించుట ద్వారా ______________ మృత్తికలు ఏర్పడును. (ఒండ్రు) *(అక్టోబర్ 99)*

## 6. జనాభా

**1 మార్కు ప్రశ్న :**

1. జన సాంద్రత అనగా నేమి ?

*(మార్చి 09, జూన్ 04, అక్టోబర్ 99, ఏప్రిల్ 08, మార్చి 07, జూన్ 09, మార్చి 02)*

జ. ఒక చదరపు కి.మీ. విస్తీర్ణంలో నివసించే జనాభాను ఆ ప్రాంత జనసాంద్రత అంటారు. 2001 లెక్కల ప్రకారం భారతదేశ జనసాంద్రత 324.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. జనభా నియంత్రణ మార్గాలు ఏవి ? *(జూన్ 06, 08)*

జ. కుటుంబ నియంత్రణ విధానాలు పాటించుట.
ఆలస్యంగా వివాహం చేసికొనుట.
చిన్న కుటుంబ ఆవశ్యకతను ప్రచారం చేయుట.

2. అధిక జనాభా గల రాష్ట్రాలు ఏవి ? *(మార్చి 10)*

జ. పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, పంజాబు, హర్యానా మొ॥

3. అధిక నగర జనాభా గల రాష్ట్రాలు ? *(జూన్ 09, మార్చి 02)*

జ. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. జనాభా విస్ఫోటనానికి గల కారణములు ఏవి ? (లేదా) అధిక జనాభా పెరుగుదలకు గల కారణములు ఏవి ? *(మార్చి 02, 08, 09, జూన్ 03)*
2. జనాభా విస్ఫోటనం వలన కలిగే సమస్యలు ఏవి ? (లేదా) అధిక జనాభా వలన కలిగే సమస్యలు ఏవి ? *(మార్చి 03, జూన్ 05, 06)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ______________ (అరుణాచల్ ప్రదేశ్) *(మార్చి 07, 06)*
2. 2001 లెక్కల ప్రకారం దేశ జనసాంద్రత ______________ (324) *(జూన్ 06)*
3. నగరీకరణలో ఆంధ్రప్రదేశ్ స్థానము ______________ (5వ) *(మార్చి 03, 05, 09, జూన్ 00)*
4. అధిక జనాభా గల రాష్ట్రం ______________ (ఉత్తర ప్రదేశ్) *(జూన్ 04)*

5. 2001 లెక్కల ప్రకారం దేశ జనాభా ____________ (102.7 కోట్లు) (జూన్ 06, 07)
6. నగర జనాభా అధికంగా గల రాష్ట్రం ____________ (మహారాష్ట్ర). (మార్చి 02, జూన్ 09)
7. ____________ అత్యల్ప జనాభా గల రాష్ట్రం (సిక్కిం) (మార్చి 99)
8. 2001 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనసాంద్రత ____________ (275) (జూన్ 08)
9. 2001 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా ____________ (7.57 కోట్లు) (మార్చి 08)

## 7. నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి

**1 మార్కు ప్రశ్నలు :**

1. బహుళార్ధ సాధక పథకం అనగా నేమి ? (జూన్ 00)

జ. ఏ పథకం వలన అనేక ప్రయోజనాలు పొందగలమో దానిని బహుళార్ధ సాధక పథకం అంటారు.

2. నీటి పారుదల వసతుల సాంద్రత అనగా నేమి ? (జూన్ 10)

జ. ఒక ప్రాంతంలో మొత్తం సాగు అయ్యే భూమికి, అన్ని రకాల నీటి పారుదల క్రింద ఉన్న భూమికి గల శాతాన్ని నీటి పారుదల వసతుల సాంద్రత అంటారు.

3. భారతదేశంలో నీటి పారుదల రకాలను పేర్కొనుము ?

జ. బావులు, కాలువలు, చెరువులు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అనుకూలించే పరిస్థితులు ఏవి ? (జూన్ 05)

జ. 1) వేసవిలో కూడా నీరు సరఫరా చేయగల నది లేక జలాశయం.
2) ఎత్తు నుండి నీరు పడుటకు అవకాశం.
3) నదీజలం ఘనీభవించకుండుట.
4) జీవనదులు లేనిచోట ఎక్కువ నీటిని నిలపుటకు పెద్ద జలాశయాలు.

2. భారతదేశంలో ఏవేని నాలుగు ముఖ్య బహుళార్ధ సాధక పథకాలు వ్రాయుము ? (జూన్ 02, 09)

జ. నాగార్జున సాగర్, తుంగభద్రా, భాక్రానంగల్, హీరాకుడ్ మొ॥

3. జీవ కాలువలు, వరద కాలువలకు గల తేడా ఏమి ? (మార్చి 08)

జ.

| **జీవ కాలువలు** | **వరద కాలువలు** |
|---|---|
| 1) ఆనకట్టల ద్వారా త్రవ్వబడతాయి. | 1) వర్ష ప్రవాహ ఆధారంగా ఏర్పడును. |
| 2) ఎల్లప్పుడు నీటిని సరఫరా చేస్తాయి. | 2) వర్షాకాలంలో మాత్రమే నీరు లభించును. |
| 3) వీటిపై ఆధారపడి వ్యవసాయం చేయవచ్చు. | 3) వ్యవసాయానికి వీటిపై ఆధారపడలేము. |

4. సాధారణ బావికి, గొట్టపు బావికి గల తేడాలను వివరించండి. (మార్చి 10)

జ.

| **సాధారణ బావి** | **గొట్టపు బావి** |
|---|---|
| 1) తక్కువ లోతు త్రవ్వబడతాయి. | 1) ఎక్కువ లోతు త్రవ్వబడతాయి. |
| 2) స్వల్ప విస్తీర్ణ వ్యవసాయానికి అనుకూలం. | 2) అధిక విస్తీర్ణ వ్యవసాయానికి అనుకూలం. |
| 3) తక్కువ లోతు నుండి నీరు తోడబడుతుంది. | 3) ఎక్కువ లోతు నుండి నీరు తోడబడుతుంది. |
| 4) ఇది పురాతన నీటి పారుదల. | 4) ఆధునిక నీటి పారుదల. |

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశంలో నీటి పారుదల ఆవశ్యకతను గురించి వివరించుము. *(మార్చి 02, 05, 08, జూన్ 01, 03)*
2. బహుళార్థ సాధక పథకం అనగా నేమి ? దాని ముఖ్య ఆశయాలు ఏవి ? *(మార్చి 03, 06, 09, జూన్ 10, 06)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. మన దేశంలో అతిపెద్ద పథకం ______________ (భాక్రానంగల్) *(అక్టోబర్ 99)*
2. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ______________ నదిపై నిర్మించబడింది (కృష్ణా) *(మార్చి 02)*
3. బీహార్, నేపాల్‌లకు ప్రయోజనం కల్గిస్తున్న అంతర్జాతీయ పథకం ______________ (కోసి పథకం) *(మార్చి 02, 05, 04)*
4. భాక్రానంగల్ ప్రాజెక్టు ______________ రాష్ట్రంలో గలదు (హిమాచల్ ప్రదేశ్) *(మార్చి 01)*
5. కాలువల ద్వారా ఎక్కువ సాగు అగు రాష్ట్రం ______________ (ఉత్తర ప్రదేశ్) *(మార్చి 02)*
6. తుంగభద్ర ప్రాజెక్టు ______________ నదిపై నిర్మించబడింది. (తుంగభద్ర) *(మార్చి 99)*
7. భారతదేశంలో చెరువులు ఎక్కువగా ______________ రాష్ట్రంలో గలవు. (ఆంధ్రప్రదేశ్) *(మార్చి 04, 07, జూన్ 00)*
8. దామోదర్ పథకం ______________ చే నిర్వహించబడుతుంది. (దామోదర్ లోయ అధికార సంస్థ) *(మార్చి 03, జూన్ 01)*
9. హీరాకుడ్ ప్రాజెక్టు ______________ నదిపై నిర్మించబడింది (మహానది) *(జూన్ 06)*
10. కోసి ప్రాజెక్టు ప్రయోజనం పొందు దేశాలు ______________ (భారత్, నేపాల్) *(మార్చి 02)*
11. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి పథకం ______________ (తుంగభద్ర)*(మార్చి 10, 08)*
12. రామ్ గంగా ప్రాజెక్టు గల రాష్ట్రం ______________ (ఉత్తర ప్రదేశ్) *(మార్చి 10, 09)*
13. ఢిల్లీ నగరానికి మంచినీరు సరఫరా చేయు పథకం ______________ (రామ్ గంగా)

## 8. వ్యవసాయం

**1 మార్కు ప్రశ్నలు :**

1. భారతదేశంలోని ప్రధాన పంట రుతువులు ఏవి ? *(జూన్ 04)*

జ. ఖరీఫ్, రబీ, జయిద్ (వేసవి పంట కాలం).

2. శ్వేత విప్లవం అనగా నేమి ? *(మార్చి 99, జూన్ 02)*

జ. వివిధ అభివృద్ధి పథకాల ద్వారా పాల ఉత్పత్తికి పెంచడం.

3. నీలి విప్లవం అనగా నేమి ?

జ. వివిధ అభివృద్ధి పథకాల ద్వారా చేపల ఉత్పత్తి పెంచడం.

4. జంతు సంపద అంటే ఏమిటి ? *(మార్చి 10, 09)*

జ. పెంపుడు జంతువులైన గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు, బాతులు మొ।। వాటిని జంతు సంపద అంటారు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం అని ఎట్లు చెప్పగలవు ? *(అక్టోబర్ 99, జూన్ 10, 07)*

జ. దేశంలోని శ్రామిక శక్తిలో 2/3 వంతు మందికి జీవనాధారం వ్యవసాయం.
దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యసాయం వెన్నెముక వంటిది.
గ్రామ జనాభాలో 3/4 వంతు మంది నిజ ఆదాయం వ్యవసాయం నుండి లభిస్తుంది.
జాతీయ ఆదాయానికి 30% ఆదాయం వ్యవసాయం నుండి లభిస్తుంది.

2. హరిత విప్లవం అనగా నేమి ? *(మార్చి 01, 08, జూన్ 00, 07)*

జ. ఆధునిక వైజ్ఞానిక పద్ధతుల ద్వారా వ్యవసాయ పద్ధతులు మరియు ఉత్పత్తి వ్యవస్థలో నూతన నిర్దేశాలను తీసుకురావడం ద్వారా వ్యవసాయ అభివృద్ధి సాధించడమే హరిత విప్లవం.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారతీయ వ్యవసాయ ముఖ్య లక్షణాలు తెలపండి ? *(మార్చి 00, జూన్ 05)*
2. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు ఏవి ? *(మార్చి 03, 06, జూన్ 02)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. ఖరీఫ్ పంట రుతువు ______________ (జూన్ నుండి అక్టోబర్) *(మార్చి 07)*
2. ______________ ప్రధానమైన ఖరీఫ్ పంట (వరి). *(మార్చి 06, జూన్ 08, 02)*
3. వరి పంటను ఎక్కువగా పండించు రాష్ట్రం ______________ (పశ్చిమ బెంగాల్) *(జూన్ 06)*
4. నీలి విప్లవం అనగా ______________ (చేపల ఉత్పత్తి పెంచుట) *(మార్చి 99, జూన్ 01)*
5. భారత ఆర్థిక వ్యవస్థకు ______________ వెన్నెముక లాంటిది. (వ్యవసాయం) *(మార్చి 04)*
6. శీతాకాలపు పంట రుతువును ______________ అంటారు. (రబీ) *(మార్చి 01)*
7. జనుము ఉత్పత్తిలో ప్రసిద్ధి పొందిన రాష్ట్రం ______________ (పశ్చిమ బెంగాల్) *(జూన్ 06, 07)*
8. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు ______________ తో ముడిపడి యున్నవి. (హరిత విప్లవం) *(మార్చి 10, జూన్ 02)*
9. ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు ______________ కు సంబంధించినది. (పాల ఉత్పత్తి) *(జూన్ 10)*
10. ______________ అత్యధిక తేయాకు తోటలను కలిగి వుంది. (అస్సాం) *(మార్చి 10)*
11. కాఫీ పంటకు ______________ శీతోష్ణస్థితి అవసరం (వెచ్చని ఆర్ద్ర ఉష్ణమండల) *(మార్చి 02)*
12. తేయాకు సాగుకు ______________ శీతోష్ణస్థితి కావాలి (వెచ్చని తేమతో కూడిన ఉష్ణమండల) *(జూన్ 02)*

## 9. ఖనిజ వనరులు

**1 మార్కు ప్రశ్నలు :**

1. ఖనిజాలను ఎన్ని రకాలుగా విభజించవచ్చు ? అవి ఏవి ? *(మార్చి 05)*

జ. ఖనిజాలను నాలుగు రకాలుగా వర్గీకరింపవచ్చు. అవి : లోహ ఖనిజాలు, అలోహ ఖనిజాలు, ఇంధన ఖనిజాలు, అణు ఖనిజాలు.

2. అణుశక్తి ఖనిజాలు రెండు పేర్కొనుము ? *(మార్చి 04)*

జ. యురేనియం, థోరియం, మోనజైట్ మొ॥

3. ఇంధన ఖనిజాలు మూడింటిని పేర్కొనుము ? *(మార్చి 07)*

జ. నేలబొగ్గు, పెట్రోలియం, సహజవాయువు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. దేశంలోని ఖనిజాల ప్రాధాన్యతను వివరించండి ? *(జూన్ 01)*

జ. దేశ శీఘ్ర పారిశ్రామిక అభివృద్ధికి ఖనిజాలు అవసరం.
పారిశ్రామికంగా స్వయం సమృద్ధి సాధించుటకు ఖనిజాలు అవసరం.
మౌలిక పరిశ్రమలను స్థాపించ వచ్చును.

2. ఏవైనా నాలుగు లోహ ఖనిజాలను పేర్కొనండి ? *(మార్చి 01)*

జ. ఇనుము, ఉక్కు, బంగారం, వెండి, రాగి మొ॥

3. లభ్యత ఆధారంగా దేశంలోని ఖనిజాలను వర్గీకరించండి. *(జూన్ 07)*

జ. ఉపయోగించగా ఎగుమతికి వీలు గలవి.
స్వయం సమృద్ధికి సరిపడునవి.
కొరతగా వుండి దిగుమతి చేసికొనేవి.

**4 మార్కుల ప్రశ్న :**

1. దేశంలో విస్తరించియున్న ముఖ్యమైన ఖనిజ మేఖలలు ఏవి ? *(మార్చి 10, 07, 05, ఏప్రిల్ 08)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. అల్యూమినియం యొక్క ముడి ఖనిజం ____________ (బాక్సైట్)
*(మార్చి 00, అక్టోబర్ 99, జూన్ 07, 04)*

2. జిప్పంను అధికంగా ఉత్పత్తి చేయు రాష్ట్రం ____________ (రాజస్థాన్) *(మార్చి 03, జూన్ 05)*

3. ఆంధ్రప్రదేశ్‌లో ఇనుప ధాతు నిక్షేపాలు గల ____________ జిల్లాలు (కర్నూలు, ఖమ్మం)
*(మార్చి 06)*

4. భారతదేశంలో ఎక్కువగా ఇంధనశక్తిని ఉత్పత్తి చేస్తున్న ఖనిజం ____________ (నేలబొగ్గు)
*(మార్చి 01, జూన్ 03)*

5. ____________ రాష్ట్రంలో వజ్రాలు ఎక్కువ (మధ్యప్రదేశ్) *(మార్చి 99, 05, జూన్ 04)*

6. ____________ శిలలలో ఇనప ధాతు నిక్షేపాలు గలవు. (ఆర్కెయిన్) *(జూన్ 00, 05)*

7. ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరిశ్రమకు ____________ తప్పనిసరిగా కావాలి. (అభ్రకం)
*(జూన్ 10, 09)*

8. భారతదేశ ముడి ఇనుమును అధికంగా కొంటున్న దేశం ____________ (జపాన్) *(మార్చి 10)*

9. బంగారం ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం ____________ (కర్నాటక)

10. రాగిని ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ____________ (బీహార్)

# 10. పరిశ్రమలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. TISCO విస్తరింపుము. *(జూన్ 06)*

జ. టాటా ఇనుము ఉక్కు కర్మాగారం.

2. అటవీ ఆధార పరిశ్రమలు నాలుగు పేర్కొనుము. *(మార్చి 06)*

జ. కాగితం, కర్రగుజ్జు, అగ్గిపెట్టెలు, జిగురు, సబ్బులు, కలప మొ॥ పరిశ్రమలు.

3. ఇనుము – ఉక్కు పరిశ్రమకు కావలసిన ముడి సరుకులు ఏవి ? *(జూన్ 08, మార్చి 02)*

జ. ఇనుప ఖనిజం, మాంగనీసు, క్రోమైట్, సున్నపురాయి.

4. పారిశ్రామిక ప్రాంతం (లేక) పారిశ్రామిక వాడ అనగా నేమి ? *(ఏప్రిల్ 08, మార్చి 01, 03, జూన్ 09, మార్చి 10, జూన్ 01)*

జ. ఒకే పరిశ్రమ భారీగా గానీ, వివిధ రకాల పరిశ్రమలు గాని ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతం లేక పారిశ్రామిక వాడ అంటారు.

5. ఏవైనా నాలుగు మౌళిక పరిశ్రమలు తెలుపండి ? *(జూన్ 09)*

జ. ఇనుము – ఉక్కు, సిమెంట్, నౌకా నిర్మాణం, నూనెశుద్ధి పరిశ్రమలు.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. పంచదార పరిశ్రమను చెరుకు పండే ప్రాంతాల సమీపంలోనే ఎందుచేత పరిమితమైనది ? *(మార్చి 00, జూన్ 03, 07)*

జ. చెరకు నరికిన వెంటనే పరిశ్రమకు తరలించాలి లేకపోతే చెరకులో తియ్యదనం కలిగించే సుక్రోజు తగ్గిపోతుంది కాబట్టి చెరకు పండే ప్రాంతాలలో ఈ పరిశ్రమ పరిమితమైనది.

2. నౌకా నిర్మాణ పరిశ్రమకు అవసరమైన సౌకర్యములు ఏవి ? *(ఏప్రిల్ 08)*

జ. 1) నౌకాయానానికి లోతైన నీరు.
2) సమీపంలో విశాలమైన సమతల భూభాగం.
3) ఇనుము – ఉక్కు కలప లాంటి ముడి పదార్థాల సామీప్యత.
4) చౌకగా లభించే నిపుణులైన శ్రామికులు.

3. భారతదేశంలోని ఏవైనా నాలుగు ప్రధాన పారిశ్రామిక ప్రాంతాలు ఏవి ? *(మార్చి 10, 99)*

జ. 1) హుగ్లీ పారిశ్రామిక ప్రాంతం.
2) అహమ్మదాబాద్ – బరోడా ప్రాంతం.
3) చోటా నాగపూర్ ప్రాంతం.
4) ముంబాయి – పూనా ప్రాంతం.

4. భారతదేశంలో నూనెశుద్ధి కర్మాగారాలు ఎచ్చట ఉన్నవి ? *(మార్చి 07, జూన్ 09)*

జ. ముంబాయి, విశాఖపట్టణం, గౌహతి, బీహార్, గుజరాత్, చెన్నై, కోల్‌కత్తా, మధుర మొ॥

**4 మార్కుల ప్రశ్నలు :**

1. ముంబాయి, అహమ్మదాబాదు వాటి పరిసర ప్రాంతాలలో నూలు వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందడానికి దారితీసిన అనుకూల పరిస్థితులు ఏవి ? *(అక్టోబర్ 99, జూన్ 04, 08, మార్చి 04)*
2. దేశములోని ముఖ్యమైన ఇనుము – ఉక్కు కర్మాగారాలు ఏవి ?

**½ మార్కు ప్రశ్నలు :**

1. 1904లో మొట్టమొదటి సిమెంట్ కర్మాగారం స్థాపించబడిన ప్రాంతం ______________ (చెన్నై) *(మార్చి 03, 05, 07, జూన్ 06, అక్టోబర్ 99, మార్చి 01)*
2. రూర్కెలా ఉక్కు కర్మాగారం ______________ దేశ సహకారంతో నెలకొల్పబడింది. (జర్మనీ) *(జూన్ 03, 01)*
3. పట్టు ఉత్పత్తిలో గుత్తాధిపత్యం వహిస్తున్న రాష్ట్రం ______________ (కర్నాటక) *(జూన్ 05, మార్చి 06)*
4. దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం ______________ దేశ సహకారంతో స్థాపించబడింది. (బ్రిటన్) *(మార్చి 03)*
5. భారతదేశంలో అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారం ______________ (మధుర) *(మార్చి 01, జూన్ 07)*
6. పశ్చిమ తీరంలో ముఖ్యమైన పెట్రోలియం ఉత్పత్తి ప్రాంతం ______________ (బాంబే హై) *(మార్చి 00)*
7. ______________ పారిశ్రామిక ప్రాంతాన్ని రూర్ ప్రాంతంలో పోల్చుతారు. (చోటా నాగపూర్) *(జూన్ 05)*
8. సిమెంటు పరిశ్రమకు కావలసిన ప్రధాన ముడి పదార్థం ______________ (సున్నపురాయి) *(జూన్ 09)*

## 11. రవాణా మరియు సమాచార సాధనాలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. భారత రైల్వేలు నిర్వహణలో ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళు ఏవి ? *(మార్చి 04)*

జ. విద్యుద్దీకరణ, గేజ్ మార్పిడి ప్రధాన సమస్యలు.

2. మన దేశంలో మొట్టమొదటి రైలు మార్గము ఎచ్చట నిర్మించబడినది ? *(మార్చి 01, జూన్ 07)*

జ. దేశంలో మొదటి రైలు మార్గం 1853 సం॥లో ముంబాయి నుండి థానా వరకు నిర్మించబడింది.

3. భారతదేశంలోని ఏవేని నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లు రాయండి. *(మార్చి 10, 09)*

జ. ఢిల్లీ, చెన్నై, ముంబాయి, కోల్‌కత్తా, తిరువనంతపురం, హైదరాబాదు మొ॥

4. రైలు మార్గాలలోని వివిధ గేజ్‌లను తెలుపండి. *(జూన్ 10)*

జ. బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్, నారోగేజ్.

5. వివిధ ప్రసార సాధనాలను పేర్కొనుము. *(మార్చి 01)*

జ. తపాల, టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్, ఫ్యాక్స్ మొ॥

6. వివిధ రోడ్డు మార్గాలు ఏవి ? *(మార్చి 02)*

జ. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా రహదారులు, గ్రామ పంచాయితీ రహదారులు.

7. వాయు రవాణా ప్రాముఖ్యత ఏమి ?

జ. అధిక వ్యయంతో కూడిన అతి వేగవంతమైన రవాణా.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. రవాణా ప్రసార సాధనాలు ఒక దేశ "జీవనాడులు" అని ఎందుచేత పిలువబడుచున్నవి ?
*(జూన్ 00, 04, మార్చి 03, ఏప్రిల్ 08, జూన్ 06)*

జ. 1) రవాణా, సమాచార వ్యవస్థలు లేనిదే పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధి జరుగదు.

2) విశాలమైన మనలాంటి దేశాలలో అభివృద్ధి, ఆధునికీకరణలకు సమర్థవంతమైన రవాణా, సమాచార వ్యవస్థలు అవసరం.

3) కావున దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా సమాచార సాధనాలు జీవనాడుల వంటివి.

**4 మార్కుల ప్రశ్న :**

1. రోడ్డు – రవాణా వ్యవస్థ వలన కలిగే ప్రయోజనాలు ఏవి ?
*(మార్చి 05, 07, జూన్ 01, 03, మార్చి 99, జూన్ 05)*

2. భారతదేశంలో రవాణా వలన కలుగు ముఖ్య లాభాలు ఏవి ? *(ఏప్రిల్ 08, మార్చి 00, జూన్ 00)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన మండల కేంద్రం ____________ (సికింద్రాబాద్) *(మార్చి 00)*
2. దక్షిణ రైల్వే ప్రధాన పరిపాలన కేంద్రం ____________ (చెన్నై) *(మార్చి 01, జూన్ 09)*
3. ఈశాన్య రైల్వే మండల ప్రధాన కేంద్రం ____________ (గోరఖ్‌పూర్) *(మార్చి 02, 04)*
4. ఆగ్నేయ రైల్వే మండల ప్రధాన పరిపాలనా కేంద్రం ____________ (కోల్‌కతా) *(జూన్ 02)*
5. అంతర్జాతీయ విమానాలను అజమాయిషీ చేసి నడిపే సంస్థ ____________
(భారత అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ) *(మార్చి 00, 04, జూన్ 03)*
6. బ్రాడ్‌గేజ్ రైలు పట్టాల మధ్య దూరం ____________ (1.69 మీ) *(జూన్ 10, 06)*
7. ప్రపంచంలో అతి ఎక్కువ తపాలా కార్యాలయాలు గల దేశం ____________ (భారతదేశం)
*(జూన్ 04)*
8. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య గల అంతస్థలీయ జలమార్గం ____________
(బకింగ్‌హామ్ కాలువ) *(జూన్ 08)*
9. జాతీయ రహదారులలో పొడవైనది ____________ ($NH_7$) *(జూన్ 09)*
10. దేశీయ విమానాలు నడుపు సంస్థ ____________ (ఇండియన్ ఎయిర్‌లైన్స్)
11. అంతర్జాతీయ విమానాలు నడుపు సంస్థ ____________ (ఎయిర్ ఇండియా)
12. కేరళలో అంతస్థలీయ జలమార్గాలుగా ____________ ఉపయోగపడుచున్నవి. (లాగూన్లు)

## 12. దర్శనీయ ప్రదేశాలు

**1 మార్కు ప్రశ్న :**

1. వారణాసి దేనికి ప్రసిద్ధి ? *(మార్చి 04)*

జ. వారణాసి హిందూ, ముస్లిం సంస్కృతులకు ప్రసిద్ధి చెందినది.

**2 మార్కుల ప్రశ్న :**

1. శ్రీనగర్ సహజ సౌందర్యాలను తెలుపుము ?

*(జూన్ 02, 02, అక్టోబర్ 99, మార్చి 06, జూన్ 03)*

జ. 1) శ్రీనగర్ జమ్ము-కాశ్మీర్ రాష్ట్ర రాజధాని నగరం.

2) ఇది జీలం నది ఒడ్డున గలదు.

3) ఇచటి అసంఖ్యాకమైన కాలువలు, విచిత్ర గృహ సముదాయాలు, విలాసవంతమైన కుటీరాలు, కాశ్మీరీయుల అందాలను ఇనుమడింప చేస్తున్నవి.

4) ప్రపంచంలోని విహార స్థలాలలో కెల్ల భూలోక స్వర్గంగా ఖ్యాతి గాంచినది.

5) వినోద పర్యటన ఇచటి ప్రధాన పరిశ్రమ.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. హైదరాబాదు నగర చారిత్రక ప్రాధాన్యతను వివరించుము ? *(మార్చి 99, జూన్ 05, 06)*
2. ఢిల్లీ నగర ప్రాముఖ్యతను వివరించుము.

**½ మార్కు ప్రశ్నలు :**

1. ______________ కొండలలో తిరుపతి గలదు. (శేషాచలం కొండలు) *(జూన్ 10, మార్చి 07)*
2. ______________ విశ్వ నాగరిక నగరం. (ఢిల్లీ) *(జూన్ 00, 04)*
3. సిమ్లా ______________ రాష్ట్ర రాజధాని. (హిమాచల్ ప్రదేశ్) *(జూన్ 09, మార్చి 01)*
4. మౌంట్ అబు ______________ పర్వతశ్రేణిలో గలదు. (ఆరావళి) *(జూన్ 01)*
5. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన యాత్రాస్థలం ______________ (తిరుపతి). *(జూన్ 01)*
6. మన రాష్ట్రంలో ఇక్రిసాట్ సంస్థ గల నగరం ______________ (హైదరాబాదు) *(జూన్ 08)*
7. రాజస్థాన్‌లోని ముఖ్యమైన వేసవి విడిది ______________ (మౌంట్ అబూ) *(జూన్ 10)*
8. హైదరాబాదు మధ్యగా ______________ నది ప్రవహిస్తుంది. (మూసి)
9. డీజిల్ రైలు ఇంజనుల కర్మాగారం ______________ లో గలదు. (వారణాసి)
10. ఊటీలోని ప్రధాన పరిశ్రమ ______________ (ఫోటోఫిల్మి)

## 13. ఓడరేవులు మరియు పట్టణాలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. సహజ నౌకాశ్రయాలు ఎక్కడ ఏర్పడతాయి ? *(జూన్ 02)*

జ. ఎక్కువగా వంకలు తిరిగిన తీరరేఖ ప్రాంతంలో ఏర్పడును.

2. కోల్‌కతా ఓడరేవు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి ? *(మార్చి 03, 05)*

జ. నదీ ఆధారిత ఓడరేవు అయినందు పూడిక చేరుట వేసవిలో లోతు తగ్గును.

3. భారతదేశంలోని రెండు ప్రముఖ ఓడరేవులను పేర్కొనుము. *(ఏప్రిల్ 08)*

జ. ముంబాయి, విశాఖపట్టణం, కాండ్లా, చెన్నై మొ॥

**2 మార్కుల ప్రశ్న :**

1. నౌకాశ్రయానికి, ఓడరేవుకి తేడా ఏమి ? *(జూన్ 07, 00, 04)*

జ. ఓడరేవు : ఎగుమతులకు, దిగుమతులకు వీలు గల సముద్రంను, భూభాగంను కలిపేది.

నౌకాశ్రయం : ఎగుమతులకు, దిగుమతులకు వీలు కానిది.

**4 మార్కుల ప్రశ్న :**

1. ముంబాయి ఓడరేవు దేశంలో అతిపెద్ద ఓడరేవు కావడానికి దోహదపడిన అంశాలు ఏవి ? *(మార్చి 00, జూన్ 07)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. చెన్నై ఓడరేవు నిర్మాణం జరిగిన సం॥ ____________ (1859) *(మార్చి 04)*
2. భారతదేశ తీరప్రాంతంలో గల ప్రధాన ఓడరేవులు ____________ (12) *(జూన్ 06)*
3. మన దేశంలో రెండవ పెద్ద ఓడరేవు ____________ (చెన్నై) *(జూన్ 00)*
4. మలబారు తీరంలోని ప్రధాన ఓడరేవు ____________ (కొచ్చిన్) *(జూన్ 03)*
5. కృత్రిమ ఓడరేవు ____________ (చెన్నై) *(మార్చి 02, 05, 09, జూన్ 08)*
6. ప్రాక్, పశ్చిమ వాణిజ్య రహదారిలో గల రేవు ____________ (కొచ్చిన్) *(మార్చి 01, జూన్ 05)*
7. కోల్‌కత్తా ఓడరేవు ____________ నది ఒడ్డున గలదు. (హుగ్లీ) *(మార్చి 00)*
8. ____________ పశ్చిమ తీరంలోని అతిపెద్ద ఓడరేవు. (ముంబాయి) *(జూన్ 09)*
9. పారాదీప్ ఓడరేవు ____________ రాష్ట్రంలో గలదు. (ఒరిస్సా) *(జూన్ 09)*
10. అరేబియా మహాసముద్ర రాణిగా పిలువబడు ఓడరేవు ____________ (కొచ్చిన్) *(జూన్ 10)*

## 14. అంతర్జాతీయ వ్యాపారం

**1 మార్కు ప్రశ్నలు :**

1. విదేశీ వాణిజ్యం అనగా నేమి ? *(మార్చి 01, జూన్ 01, 03)*

జ. ఒక దేశం ఇతర దేశాలతో నిర్వహించే వ్యాపారం.

2. విదేశీ వాణిజ్య సరళి అనగా నేమి ? *(మార్చి 00)*

జ. ఎగుమతుల గమ్యాన్ని, దిగుమతుల ఆరంభాన్ని విదేశీ వాణిజ్య సరళి అంటారు.

**2 మార్కుల ప్రశ్న :**

1. విదేశీ వాణిజ్యం అంటే ఏమి ? అది ఎందుకు తప్పనిసరి ? *(జూన్ 00, మార్చి 04, 99)*

జ. 1) ఒక దేశం ఇతర దేశాలతో నిర్వహించే వ్యాపారం విదేశీ వాణిజ్యం.

2) అన్ని దేశాలలో పారిశ్రామిక ఉత్పత్తులు, లభ్యత ఒకే విధంగా ఉండవు కాబట్టి దేశాల మధ్య విదేశీ వ్యాపారం తప్పనిసరి.

**½ మార్కు ప్రశ్నలు :**

1. ______________ దేశం భారతీయ వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసికొంటుంది. (అమెరికా) *(మార్చి 05)*
2. భారతీయ వస్తువులను అధికంగా కొంటున్న దేశం ______________ (అమెరికా) *(మార్చి 04)*
3. ఎగుమతులలో ముఖ్య వస్తువులు ______________ (ఉత్పాదిత వస్తువులు) *(జూన్ 00, 05, 02)*
4. మన దేశం అత్యధికంగా దిగుమతి చేసికొంటున్న వస్తువు ______________ (పెట్రోలియం) *(మార్చి 99, జూన్ 02, 03, 06, 07)*
5. OPEC (ఒపెక్) అనగా ______________ (Organisation of Petroleum Exporting Countries) (పెట్రోలియం ఎగుమతి చేయు దేశాల సంస్థ) *(జూన్ 08)*

## ECONOMICS

## 1. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. వ్యవస్థీకృత రంగంలో రూపొందించబడు రెండు ఉత్పాధికములను రాయండి. *(మార్చి 04)*

జ. ఇంజనీరింగ్ వస్తువులు, కంప్యూటర్లు, యంత్ర పరికరాలు మొ॥

2. ఆర్థిక వ్యవస్థలో అవ్యవస్థీకృత రంగంగా దీనిని వ్యవహరిస్తారు. *(మార్చి 99)*

జ. ఉద్యోగాలలో, జీతాల స్థాయిలోగాని నియమిత పద్ధతి లేని కుటీర, చిన్న తరహా పరిశ్రమలు అవ్యవస్థీకృత రంగం.

3. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ అనగానేమి ? అవ్యవస్థల రెండు దేశాలు ఏవి ? *(మార్చి 06, అక్టోబర్ 99)*

జ. వస్తువుల ఉత్పత్తి, సరఫరా, సేవలను ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహిస్తాయి.

4. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనగానేమి ? *(మార్చి 02, జూన్ 07, మార్చి 04, 08)*

జ. వస్తు ఉత్పత్తి, సరఫరా, సేవలను, ప్రభుత్వ, ప్రవేటు రంగ సంస్థలు నిర్వహిస్తే దానిని మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటారు.

5. "ఆర్థిక పీల్చివేత", "ఆర్థిక సంపదను కొల్లగొట్టడం" అను సిద్ధాంతాలను ఎవరు ప్రతిపాదించిరి? *(జూన్ 02)*

జ. ఆర్థిక పీల్చివేత సిద్ధాంతమును డి.ఆర్. గాడ్గిల్ ప్రతిపాదించగా ఆర్థిక సంపదను కొల్లగొట్టడం అను సిద్ధాంతమును దాదాబాయి నౌరోజి ప్రతిపాదించెను.

6. అసంపాదిత ఆదాయం అనగానేమి ? *(జూన్ 10, మార్చి 05, 07, జూన్ 09)*

జ. సంపద ఆస్తుల నుండి పొందిన ఆదాయం.

7. సంపాదిత ఆదాయం అనగానేమి ?

జ. శ్రమ, పని ద్వారా పొందిన ఆదాయం.

8. పట్టణీకరణ అనగానేమి ? *(జూన్ 02, 06 మార్చి 08)*

జ. అధిక సంఖ్యలో పట్టణాల పెరుగుదల.

9. మనదేశ సామాజిక మౌలిక అవసరాలను ఏవేని రెండింటిని పేర్కొనండి ? (ఏప్రిల్ 08)

జ. విద్య, ఆరోగ్యం, గృహవసతి, విద్యుత్, రవాణా మొ॥

**2 మార్కుల ప్రశ్నలు :**

1. వ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి ? (మార్చి 00, జూన్ 02, 03, 04, 06, 10, ఏప్రిల్ 08)

జ. ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలు గల భారీ పరిశ్రమలు, వ్యవసాయ రంగాన్ని వ్యవస్థీకృత రంగం అంటారు. ఉదా: వాహనాలు, రసాయనాలు, యంత్రాలు, కంప్యూటర్లు, మొ॥నవి.

2. అవ్యవస్థీకృత రంగం అనగానేమి ? (మార్చి 01, 03, 07, జూన్ 05, 07, మార్చి 09)

జ. ఉద్యోగాలలో, జీతాలస్థాయిలో గాని నియమిత పద్ధతి లేని కుటీర, చిన్న తరహా పరిశ్రమలను అవ్యవస్థీకృత రంగం అంటారు. ఉదా : చేనేత, తయారి, అగరబత్తీ తయారి మొ॥నవి.

3. ఆదాయ సంపదలలో అసమానతలకు గల కారణాలు ఏవి ?

(మార్చి 04, జూన్ 10, మార్చి 06, జూన్ 01, 02)

జ. 1) వ్యక్తుల సంపాదన సామర్థ్యాలలో తేడాలు.

2) ఆస్తిహక్కు, వారసత్వపు హక్కుల ద్వారా పొందే సంపద.

3) విద్యాస్థాయి, శిక్షణా నైపుణ్యాలలో వ్యత్యాసాలు.

4. మహల్వారీ పద్ధతి గురించి వివరించుము ? (మార్చి 06, 10)

జ. ఈ పద్ధతికి భూమి ఒక చిన్న కుటుంబాల సమూహంకు చెందియుంటుంది. ప్రభుత్వానికి పన్ను చెల్లించవలసిన బాధ్యత వీరిదే. ఈ చిన్న కుటుంబాలను “మహల్” అంటారు.

5. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ అనగానేమి ?

జ. 1) వస్తు ఉత్పత్తి, సరఫరా, సేవలను ప్రవేటు రంగ సంస్థలు నిర్వహించే దానిని పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ అంటారు.

2) దీనినే స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థ అని కూడ అంటారు.

3) ఈ వ్యవస్థలో వస్తువు ధర, సప్లై, డిమాండులను బట్టి నిర్ణయించబడుతుంది.

4) సంస్థలు ప్రవేటు వ్యక్తుల చేతికి ఉంటాయి.

5) సంస్థ యజమానుల ముఖ్య ఉద్దేశ్యం గరిష్ఠ లాభార్జన.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. బ్రిటీషు పరిపాలనా కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ లక్షణాలను పేర్కొనుము.

(మార్చి 00, 03, 05, జూన్ 00, 04, 07)

2. విభిన్న ఆర్థిక వ్యవస్థలను వివరించండి. (మార్చి 10, 07, 08, 03, జూన్ 03, 06, 08, 10)

3. భారతదేశంలో అసమాన సామాజిక ఆర్థిక నిర్మాణమునకు కారణమైన భూమి ఒడంబడిక పద్ధతులేమి?

(మార్చి 04)

4. భారత వ్యవసాయ రంగంలో రుతుపవనాల పాత్ర ఏమిటి ? (జూన్ 05, 09)

**½ మార్కు ప్రశ్నలు :**

1. సంపద, ఆస్తుల నుండి వచ్చు ఆదాయం ______________ అంటారు. (అసంపాదిత ఆదాయం)
*(మార్చి 99, 00, 02, 09, 06, జూన్ 01, 06, 09, అక్టోబర్ 99)*
2. చైనా మరియు తూర్పు యూరప్ దేశాలలో______________ఆర్థిక వ్యవస్థ గలదు. (సామ్యవాద)
*(మార్చి 02)*
3. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ______________ (మిశ్రమ ఆర్థిక వ్యవస్థ) *(జూన్ 04)*
4. శ్రమలేక పనిద్వారా పొందిన ఆదాయం ______________ (సంపాదిత ఆదాయం) *(మార్చి 04)*
5. ఉత్పత్తి సాధనాలు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉంటే అది ______________ (పెట్టుబడిదారీ వ్యవస్థ)
*(జూన్ 02)*
6. ఈస్ట్ ఇండియా కంపెనీ రాజకీయ అధికారం చేజిక్కించుకొన్న సం॥ (1757) *(మార్చి 03)*
7. ______________ వ్యవస్థలో ప్రభుత్వానికి పన్ను చెల్లించేది ఒక చిన్న కుటుంబాల సమూహానికి ఉంటుంది. (మహల్ వారీ వ్యవస్థ) *(జూన్ 05)*
8. ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే సంస్థలను ______________ అంటారు. (ప్రభుత్వరంగ సంస్థలు)
*(మార్చి 04, జూన్ 02, 04, 09)*
9. సప్లై, డిమాండ్ శక్తులు ధరల స్థాయిని నియంత్రించు ఆర్థిక వ్యవస్థ ______________
(పెట్టుబడిదారీ వ్యవస్థ) *(జూన్ 01, 05, 06, 07, మార్చి 05, 07)*
10. ______________ ప్రోత్సాహంతో జమిందారీ వ్యవస్థ ఏర్పడెను. (లార్డ్ కారన్ వాలీస్)
*(మార్చి 99, 10)*
11. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ గల దేశం ______________ (చైనా) *(మార్చి 00, జూన్ 06, 07, 09)*
12. ఎలక్ట్రానిక్ వస్తువులు ఏ రంగానికి చెందినవి ______________ (వ్యవస్థీకృత రంగం) *(జూన్ 06)*
13. డ్రైన్ సిద్ధాంతమును మొదట ప్రతిపాదించినది ______________ (దాదాబాయి నౌరోజి)
*(జూన్ 08)*

## 2. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. తలసరి ఆదాయం అనగానేమి? *(జూన్ 00, 03)*

జ. దేశంలో ఒక్కొక్కరు సంపాదించిన ఆదాయం (లేదా) మొత్తం జాతీయ ఆదాయంను మొత్తం జనాభాతో భాగించగా వచ్చునది.

2. భారత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న రెండు ముఖ్య సమస్యలు ఏవి ?
*(మార్చి 08, జూన్ 04, మార్చి 99, జూన్ 00)*

జ. నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, ప్రాంతీయ తత్వం మొ॥.

3. పేదరికాన్ని నిర్వచించుము ? *(మార్చి 00)*

జ. ప్రాథమిక అవసరాలు కూడ తీర్చుకోలేని స్థితి పేదరికం.

4. దారిద్ర్యరేఖను నిర్వచింపుము ? *(మార్చి 09, 06, 03, జూన్ 06, మార్చి 01, 02)*

జ. కనీస పరిమాణంలో నిత్యావసర వస్తువుల వినియోగ పరిమాణం దారిద్ర్యరేఖ.

5. IRDP విస్తరింపుము. *(మార్చి 04)*

జ. సమగ్ర గ్రామీణ ఉపాధి కార్యక్రమము.

6. NREP విస్తరింపుము. (మార్చి 07, జూన్ 09)

జ. జాతీయ, గ్రామీణ ఉపాధి కార్యక్రమము.

7. అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం అంటే ఏమిటి? *(మార్చి 05, జూన్ 00, 03, జూన్ 06, అక్టోబర్ 99)*

జ. అపుడు వున్న వేతన రేటుకి ఇష్టపడి పనిచేయడానికి సిద్ధపడి యున్నప్పటికి పని లభించని స్థితి.

8. ద్రవ్యోల్బణంను నిర్వచింపుము ? *(మార్చి 02, జూన్ 01, మార్చి 07, జూన్ 02, మార్చి 08)*

జ. నిరంతరం ధరలు పెరిగే స్థితిని ద్రవ్యోల్బణం అంటారు.

9. డిమాండ్ పుల్ ద్రవ్యోల్బణం అని దేనిని అంటారు ? *(అక్టోబర్ 99)*

జ. ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడి పెరుగుట వలన ధరలు పెరిగే స్థితి.

10. మానవాభివృద్ధి సూచిక అనగానేమి? *(మార్చి 10, జూన్ 03, 05)*

జ. జీవన ప్రమాణం, ఆరోగ్యస్థాయి, అక్షరాస్యతరేటు, విద్య, పారిశుద్ధ్య సదుపాయాలతో పాటు తలసరి ఆదాయంతో కూడిన మిశ్రమ సూచికను మానవాభివృద్ధి సూచిక అంటారు.

11. ప్రఛ్ఛన్న నిరుద్యోగ భావనను వివరించండి ? *(జూన్ 09)*

జ. లాభదాయకమైన వ్యక్తులు తమ పూర్తి శక్తిమేర పనిచేయలేని స్థితిని ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు. భారతీయ వ్యవసాయరంగంలో ఇది ఎక్కువ.

12. RWP విస్తరింపుము. *(మార్చి 01)*

జ. గ్రామీణ పనుల కార్యక్రమము.

**2 మార్కుల ప్రశ్నలు :**

1. పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఏవి ? *(జూన్ 02, 03, 05)*

జ. 1) జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (NREP)

2) గ్రామీణ కార్మిక ఉపాధి కల్పనా కార్యక్రమం (RLEGP)

3) జవహర్ గ్రామ సమృద్ధి యోజన (JGSY)

4) స్వర్ణజయంతి గ్రామ సమృద్ధి యోజన (SGSY)

2. స్వఛ్ఛంద, అనిచ్ఛాపూర్వక నిరుద్యోగాల మధ్య భేదాన్ని తెలియచేయండి ?

*(మార్చి 00, 02, 03, 09)*

జ. స్వఛ్ఛంద నిరుద్యోగం : ధనవంతులు అగుట, విశ్రాంతి కోరుట, అధిక వేతనాలు ఆశించుట వలన పని ఉన్నను పనిచేయలేని స్థితి.

అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం : అపుడు ఉన్న వేతన రేటుకి ఇష్టపడి పనిచేయడానికి సిద్ధపడి యున్నప్పటికి పని లభించని స్థితి.

3. ఉపాధిని పెంచానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు ఏవి ?

*(ఏప్రిల్ 08, మార్చి 99, 05, జూన్ 01, 04, 06, 07, మార్చి 09)*

జ. 1) గ్రామీణ పనుల కార్యక్రమం (RWP)

2) చిన్నరైతుల అభివృద్ధి సంస్థలు (SFDA)

3) సన్నకారురైతుల రైతు కూలీల పథకం (MFALS)

4. ప్రాంతీయ వ్యత్యాస సూచికలను వివరించండి. *(మార్చి 10, జూన్ 04)*

జ. ఆ ప్రాంత తలసరి ఆదాయం

1) పారిశ్రామికాభివృద్ధి రేటు

2) వ్యవసాయ అభివృద్ధి రేటు

3) అవస్థాపన సౌకర్యాలు కల్పించుకొనే, ఉపయోగించుకొనే రేటు

4) సామాజిక అభివృద్ధి సూచికలు.

5. ప్రాంతీయ అసమానతలను తగ్గించే చర్యలేవి ? *(జూన్ 08)*

జ. 1) వెనుకబడిన ప్రాంతాలను గుర్తించడం, అభివృద్ధి చేయడం.

2) గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టులు

3) పారిశ్రామిక వాడల కార్యక్రమం.

6. దారిద్ర్యరేఖను నిర్వచించండి, సంపూర్ణ పేదరికం అనగానేమి ? *(జూన్ 09)*

జ. **దారిద్ర్యరేఖ :** కనీస పరిమాణంలో నిత్యావసర వస్తువుల వినియోగ పరిమాణం దారిద్ర్యరేఖ.

**సంపూర్ణ పేదరికం :** మానవ జీవనానికి అవసరమైన వస్తువుల భౌతిక పరిమాణం తీసుకొని మార్కెట్‌లో వాటి ధరలతో గుణించి ద్రవ్యరూపంలోకి మార్చి నిర్ణయించే దానిని సంపూర్ణ పేదరికం అంటారు.

7. సంపూర్ణ, సాపేక్ష పేదరిక భావనలు వివరించండి. *(మార్చి 10, 04, జూన్ 10, 07)*

జ. **సంపూర్ణ పేదరికం :** ఒక వ్యక్తి జీవనానికి అవసరమగు వస్తువులు ద్రవ్యరూపంలో లభ్యం కాకపోవుట.

**సాపేక్ష పేదరికం :** ఉన్నత ఆదాయ వర్గాల వారితో అట్టడుగు స్థాయి ఆదాయ వర్గాలను పోల్చడం సాపేక్ష పేదరికం.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారత ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన సమస్యలు ఏవి ? వివరించండి.

*(మార్చి 01, 02, 07, జూన్ 09, 04, అక్టోబర్ 99)*

2. తక్కువ అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందిన దేశాల మధ్య గల భేదాన్ని వ్రాయుము.

*(మార్చి 10, 00, జూన్ 02, 04, 07, అక్టోబర్ 99)*

3. ప్రాంతీయ అసమానతలకు గల కారణాలు ఏవి ? ప్రాంతీయ వ్యత్యాస సూచికలు ఏవి?

*(ఏప్రిల్ 08, మార్చి 00, 03, జూన్ 03, 06)*

4. విభిన్న ద్రవ్యోల్బణ భావనలు వివరించండి. *(మార్చి 05, 09, జూన్ 10, 08, 05)*
5. మనదేశ సామాజిక, మౌలిక నిర్మాణ సంబంధమైన అవసరాలను సంక్షిప్తంగా వివరించండి. *(మార్చి 01)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య భేదాన్ని గుర్తించిన వాడు ______ (జె.ఎమ్. కీన్స్) *(మార్చి 99, 07, జూన్ 07, మార్చి 09)*
2. 1995లో భారతదేశ తలసరి ఆదాయం డాలర్లలో ______ (340) *(మార్చి 06, 09, జూన్ 10, 00, 06)*
3. ______ నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం (ప్రచ్ఛన్న నిరుద్యోగం) *(జూన్ 03)*
4. ప్రాథమిక విద్యకు సంబంధించి ప్రపంచంలో భారతదేశ స్థానం ______ (రెండవ) *(జూన్ 05)*
5. తెలంగాణ, రాయలసీమలలో వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రాంతీయ ప్రణాళికలు అవలంభించిన సం॥ ______ (1970) *(మార్చి 05, జూన్ 08)*
6. నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం ______ దేశాలలో ఎక్కువ. (లాటిన్ అమెరికా) *(అక్టోబర్ 99, మార్చి 03, 06, జూన్ 00, 03)*
7. వయోజన అక్షరాస్యత అధికంగా గల దేశం ______ (రిపబ్లిక్ ఆఫ్ కొరియా) *(మార్చి 00, జూన్ 06)*
8. ఎక్కువ ఉపాధి కల్పనా కార్యక్రమాలు ______ ప్రాంతానికి చెందిన ప్రజలకు సంబంధించినది (గ్రామీణ ప్రాంతాలు) *(జూన్ 01, అక్టోబర్ 99)*
9. ఆర్థికాభివృద్ధి సూచిక ఆధారంగా ______ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది (పంజాబ్) *(జూన్ 04)*
10. భారతదేశంలో సగటు ఆయుః ప్రమాణం ______ (60.8 సం॥) *(జూన్ 05, మార్చి 99, 02)*
11. 2001 లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత రేటు ______ (65.38%) *(మార్చి 05)*
12. వాడుకలో ఉన్న వేతనాలకు పని లభించని స్థితిని ______ నిరుద్యోగం అంటారు. (అనిచ్ఛాపూర్వక) *(జూన్ 10, 02)*
13. ప్రస్తుతం అందరికి ఆరోగ్యం అన్న పథకం ______ గా మారింది. (అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం) *(జూన్ 04, మార్చి 09)*
14. గృహ అవసరాలు తీర్చడానికి ప్రస్తుతం అమలులో ఉన్న పథకం ______ (IAY ఇందిరా ఆవాస్ యోజన U.B.S. అర్బన్ బేసిక్ సర్వీసెస్) *(మార్చి 05, 09)*
15. భారతదేశంలో ______ ద్రవ్యోల్బణం కన్పిస్తుంది. (నిర్మాణ సంబంధమైన) *(జూన్ 07)*

16. ప్రచ్ఛన్న నిరుద్యోగం _______________ రంగంలో ఎక్కువ. (వ్యవసాయం) *(జూన్ 08)*

17. పనిచేయడానికి ఇష్టపడని వ్యక్తుల నిరుద్యోగం _______________ (స్వచ్ఛంద నిరుద్యోగం) *(జూన్ 10)*

18. పారిశ్రామికాభివృద్ధి సూచికగా తీసుకొంటె _______________ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. (మహారాష్ట్ర) *(మార్చి 10)*

19. SFDA అనగా _______________ (చిన్నరైతుల, అభివృద్ధి సంస్థలు) *(జూన్ 10)*

20. IRDP అనగా _______________ (సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం) *(మార్చి 04)*

## 3. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

**1 మార్కు ప్రశ్నలు :**

1. సేవారంగంలోని అంశాలు ఏవి ? *(మార్చి 07, జూన్ 10)*

జ. రవాణా, సమాచార, ప్రసారం, ఆర్థిక సంస్థలు, భీమా, బ్యాంకింగ్, పౌరపాలన మొ॥.

2. F.E.M.A. విస్తరించుము *(మార్చి 03, 05, అక్టోబర్ 99, జూన్ 08)*

జ. విదేశి మారక ద్రవ్య నిర్వహణ చట్టం.

3. పెట్టుబడి ప్రాతిపదికగా పరిశ్రమలు ఎన్ని రకాలు ? అవిఏవి ? (మార్చి 02)

జ. మూడు రకాలు. అవి : 1) భారీ తరహా పరిశ్రమలు 2) చిన్న తరహా పరిశ్రమలు 3) అల్ప తరహా / టైనీ పరిశ్రమలు

**2 మార్కుల ప్రశ్నలు :**

1. ఉత్పాదకత ఆధారంగా మనదేశంలో పరిశ్రమలను విభజించండి ? *(మార్చి 06, 10, జూన్ 04, 07)*

జ. 1) మౌలిక పరిశ్రమలు

2) ఉత్పాదక వస్తువుల పరిశ్రమలు

3) మధ్య తరహా వస్తువుల పరిశ్రమలు

4) వినియోగదారుల వస్తువుల పరిశ్రమలు

2. మౌలిక పరిశ్రమలు అనగానేమి ? ఉదాహరణలిమ్ము ? *(మార్చి 99, 07, జూన్ 03)*

జ. వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన ఉత్పాదకాలను అందించే పరిశ్రమలు ఉదా : ఇనుము, ఉక్కు, బొగ్గు, రసాయనాలు, సిమెంట్ మొ॥.

3. సేవారంగం గురించి వివరించుము ? *(మార్చి 00, 05, జూన్ 01)*

జ. 1) దేశ ఆర్థిక ప్రగతికి వ్యవసాయం, పరిశ్రమలు పుష్టిని చేకూర్చితే సేవారంగం కూడ ముఖ్యమైనదే.

2) ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం, పరిశ్రమలు పుష్టిని చేకూర్చితే సేవారంగం నవీకరణను సూచిస్తుంది.

3) రవాణా, సమాచార ప్రసార సాధనాలు, భీమా, బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు మొ॥నవి ఈ రంగానికి చెందిన కార్యకలాపాలు.

4. ఉత్పాదక వస్తు పరిశ్రమలు నాల్గింటిని పేర్కొనుము ? *(అక్టోబర్ 99)*

జ. యంత్ర సాధనాలు, ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుత్ ఉపకరణాలు, ఆటో మొబైల్స్ మొ॥నవి.

5. సమాచార ప్రసార సాధనాల వలన ప్రయోజనాలు ఏవి ? *(మార్చి 00)*

జ. క్రొత్త ఉత్పత్తులు, మార్కెట్లకు గురించిన వివరాలు తెలియ చేయుట ద్వారా కొనుగోలుదారులకు, అమ్మకందారులకు మధ్య శక్తివంతమైన అనుసంధానంగా పనిచేస్తుంది.

6. ఏవైనా రెండు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విధులు వ్రాయండి ? *(జూన్ 08)*

జ. దేశంలో ద్రవ్యాధికారం గల కేంద్ర బ్యాంక్.

దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్ ఈ బ్యాంకు అధీనంలో ఉంటాయి.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారత ఆర్థిక వ్యవస్థలో వృత్తి వ్యవస్థా నిర్మాణం గురించి వ్రాయుము ?
*(మార్చి 99, 00, 02, 06, జూన్ 00, 02, 03, 05, 09, అక్టోబరు 99)*

2. భారత ఆర్థిక వ్యవస్థలో సేవారంగం ప్రాముఖ్యతను వివరించండి.
*(మార్చి 00, 02, 03, 05, 08, 10, జూన్ 06)*

3. భారతదేశంలో బ్యాంకింగ్ మరియు ద్రవ్య సంస్థల పాత్ర ఏమిటి ? లక్ష్యాలు సాధించుకోవడానికి ప్రైవేటీకరణ ప్రక్రియ దోహదపడుతుందా ? *(జూన్ 10, ఏప్రిల్ 08, మార్చి 04, 06)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. _______________ రంగంలో శ్రామిక శక్తి ఉపాధి కల్పనలు జరిగితే ఆదునీకీకరణగా గుర్తించవచ్చు.
(ద్వితీయ, తృతీయ రంగాలు) *మార్చి 03, ఏప్రిల్ 08, మార్చి 04, 06)*

2. రసాయన, అల్యూమినియం పరిశ్రమలు _______________ పరిశ్రమలు (మౌలిక).
*(మార్చి 00, జూన్ 02)*

3. 1994 టెలికమ్యూనికేషన్ విధానం _______________ అంశాన్ని ప్రతిపాదించింది.
(ప్రైవేటు పెట్టుబడి పెంచడం) *(మార్చి 05, 07, జూన్ 01, 02, 03, 05, 10, అక్టోబర్ 99)*

4. రూ.5 లక్షలకు మించకుండా మూలధన పెట్టుబడి గల పరిశ్రమలు _______________ కోవకు చెందును. (అల్పతరహా) *(మార్చి 04)*

5. ద్రవ్య సంస్థలు _______________ రంగంలోకి వస్తాయి. (సేవారంగం) *(మార్చి 06)*

6. చిన్నతరహా పరిశ్రమల గరిష్ఠ పెట్టుబడి _______________ రూపాయలు (35 లక్షలు)
*(జూన్ 00, 01)*

7. మన దేశంలో ద్రవ్యాధికారం గల బ్యాంకు _______________ (రిజర్వు బ్యాంకు) *(జూన్ 07)*

8. వ్యవసాయం, చేపలు పట్టడం, తోటల పెంపకం _______________ రంగంలో భాగాలు.
(వ్యవసాయం) *(మార్చి 06)*

9. బ్యాంకింగ్, వాణిజ్య, ప్రసార సాధనాలు _______________ రంగంలో వృత్తులను కల్పిస్తాయి.
(తృతీయ (లేదా) సేవారంగం) *(మార్చి 01, 05, జూన్ 04, మార్చి 07)*

10. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు ______________ తో ముడిపడి ఉన్నవి. (హరిత విప్లవం)

*(మార్చి 00, 03)*

11. భారతదేశంలో ______________ కేంద్ర బ్యాంకుగా ద్రవ్యాధిపత్యాన్ని కలిగివుంది.

(రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా) *(మార్చి 02, 04, జూన్ 01, 03)*

12. షెడ్యూల్ వాణిజ్య బ్యాంకులు ______________ నిబంధనలకు లోబడి యుంటాయి.

(రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా) *(మార్చి 06, 07, జూన్ 05)*

13. దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్ ______________ బ్యాంకు అధీనంలో ఉంటాయి.

(రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా) *(జూన్ 09, అక్టోబర్ 99, మార్చి 08)*

14. ప్రస్తుత భారత రిజర్వు బ్యాంకు గవర్నరు ______________ (దువ్వూరి సుబ్బారావు)

*(మార్చి 10, జూన్ 10, 04)*

15. నీటి పారుదల ______________ కి తోడ్పడును. (వ్యవసాయ అభివృద్ధికి) *(మార్చి 09)*

16. సేవారంగం అభివృద్ధి ______________ సూచిస్తుంది. (నవీకరణ) *(జూన్ 10)*

17. హరిత విప్లవం ______________ సం॥లో ప్రారంభించబడింది. (1960) *(మార్చి 10)*

18. టీ.వి. మరియు కంప్యూటర్లు ______________ రంగానికి చెందినవి.

(సేవారంగం / తృతీయ రంగం) *(మార్చి 10)*

19. ప్రస్తుతం మన దేశంలో సగటు భూకమతం ______________ హెక్టారులు. (1.7 హె॥)

*(జూన్ 03)*

## 4. ప్రణాళికలు : విజయాలు - అపజయాలు

**1 మార్కు ప్రశ్నలు :**

1. భారత ప్రణాళికా సంఘ అధ్యక్షుడు ఎవరు ? *(మార్చి 06)*

జ. ప్రధాన మంత్రి.

2. ఆర్థిక ప్రణాళిక అనగా నేమి ? *(జూన్ 00, 01, 02, 07)*

జ. లక్ష్యసాధనకై ఎంపిక చేసిన లక్ష్యాల కేటాయింపులు మరియు ప్రాధాన్యత మధ్య సమన్వయం.

3. ప్రణాళికల ప్రధాన లక్ష్యం ఏమి ? *(మార్చి 01, జూన్ 02, 07)*

జ. ఆయా దేశ ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధి చేయుట.

**2 మార్కుల ప్రశ్న :**

1. ఆర్థిక ప్రణాళిక అనగా నేమి ?

*(ఏప్రిల్ 08, మార్చి 02, 07, 09, 99, 01, 05, జూన్ 05, 07, 08)*

జ. 1) లక్ష్య సాధనకై ఎంపిక చేసిన లక్ష్యాల కేటాయింపుల, ప్రాధాన్యతల మధ్య సమన్వయం.

2) నిర్దిష్ఠ కాల పరిమితిలో లక్ష్యాల సాధనకై ఉపయోగించే వనరుల సమన్వయం.

**4 మార్కుల ప్రశ్నలు :**

1. భారత ప్రణాళికల యొక్క సాధారణ, నిర్దిష్ట లక్ష్యాలను వివరించండి ?

*(మార్చి 03, 06, 05, 07, 09, 04, జూన్ 05, అక్టోబర్ 99, జూన్ 03, 06, 10)*

2. భారత ప్రణాళికల విజయాలను, అపజయాలను పేర్కొనండి ? *(మార్చి 01, జూన్ 00, 01, ఏప్రిల్ 08, మార్చి 99, 02, 06, 10, జూన్ 02, 03, జూన్ 06, 08)*

**½ మార్కు ప్రశ్నలు :**

1. ప్రణాళికా సంఘు అధ్యక్షుడు ____________ (ప్రధాన మంత్రి) *(జూన్ 03, 06)*
2. భారీ పరిశ్రమల వ్యూహం ప్రధాన లక్ష్యంగా గల ప్రణాళిక ____________ (రెండవ ప్రణాళిక)

   *(మార్చి 03, 05, జూన్ 02, 03, 07)*
3. ప్రణాళికా సంఘుం స్థాపించబడిన సంవత్సరం ____________ (1950)

   *(మార్చి 04, 06, 07, జూన్ 04, 08)*
4. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చిన ప్రణాళిక ____________ (మొదటి ప్రణాళిక)

   *(మార్చి 02)*
5. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలం ____________ (1956-61) *(మార్చి 06, జూన్ 09)*
6. "స్వయం సమృద్ధి" ____________ ప్రణాళికా లక్ష్యం (మూడవ)

   *(మార్చి 10, అక్టోబర్ 99, మార్చి 08).*
7. "గరీబీ హఠావొ" పథకం ప్రవేశపెట్టిన వారు ____________ (ఇందిరా గాంధీ)

   *(మార్చి 00, 04, జూన్ 06, 08, 10)*
8. మొదటి ప్రణాళిక ప్రారంభమైన సం॥ ____________ (1951)

   *(జూన్ 06, మార్చి 09, 00, జూన్ 02).*
9. రెండు సార్లు ప్రవేశపెట్టబడిన ప్రణాళిక ____________ (ఆరవ ప్రణాళిక) *(జూన్ 05)*
10. పేదరిక నిర్మూలన పథకం (గరీబీ హఠావొ) ____________ కాలంలో ప్రముఖంగా ఉంది.

    (నాలుగవ ప్రణాళిక) *(మార్చి 03, 07, 09, జూన్ 03)*
11. ప్రస్తుతం మనం ____________ ప్రణాళికలో ఉన్నాయి. (11 వ)

    *(మార్చి 00, 01, 05, 10, జూన్ 04, 07).*
12. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సం॥ ____________ (1991) *(జూన్ 07)*
13. ప్రస్తుత ప్రణాళికా సంఘు ఉపాధ్యక్షుడు ____________ (ఎం.ఎస్. అహ్లూవాలియా)

    *(మార్చి 05, 09)*
14. ప్రణాళికల మూలసూత్రం ____________ (సమసమాజ స్థాపన) *(జూన్ 00)*

## MAP POINTS - Paper - II

1. అండమాన్ నికోబార్ దీవులు *(జూన్ 08, మార్చి 04, 06)*
2. ఆంధ్రప్రదేశ్ *(మార్చి 00, అక్టోబర్ 99, జూన్ 00)*
3. భోపాల్ *(మార్చి 99, 08, అక్టోబర్ 99)*
4. భువనేశ్వర్ *(మార్చి 99, 01, జూన్ 06, 07)*
5. త్రిపుర రాజధాని (అగర్తల) *(మార్చి 04, 05, జూన్ 03)*
6. చెన్నై *(మార్చి 09, అక్టోబర్ 99, జూన్ 07)*
7. డెహ్రాడూన్ *(మార్చి 02, 03, జూన్ 05, 07)*
8. ఢిల్లీ *(మార్చి 99, 01, 02, 06, 07, జూన్ 01, 03)*
9. హైదరాబాద్ *(మార్చి 99, 06, జూన్ 06)*
10. ఇంఫాల్ *(మార్చి 00, 02, 04)*
11. జంషెడ్‌పూర్ *(జూన్ 05, 07, 08)*
12. లక్షదీవులు *(జూన్ 08, ఏప్రిల్ 08, మార్చి 02)*
13. ఊటి *(మార్చి 08, జూన్ 05)*
14. ఆరావళి పర్వతాలు *(మార్చి 00, 01, 02, 03, 04, 09, జూన్ 00, 06)*
15. మౌంట్ అబు *(మార్చి 00, 03, 05)*
16. వింధ్య పర్వతాలు *(జూన్ 01, 03, 06)*
17. తూర్పు కనుమలు *(మార్చి 09, జూన్ 08)*
18. మాల్వా పీఠభూమి *(మార్చి 02, 04, జూన్ 07)*
19. బకింగ్‌హామ్ కాలువ (మార్చి 03, జూన్ 02, 06)
20. హీరాకుడ్ ప్రాజెక్టు (ఏప్రిల్ 08, మార్చి 05)
21. నాగార్జున సాగర్ ప్రాజెక్టు *(మార్చి 00, 03)*
22. గోదావరి నది *(జూన్ 06, 08, ఏప్రిల్ 08, మార్చి 99, 04)*
23. కృష్ణా నది *(మార్చి 99, 00 01, 07, జూన్ 07)*
24. మహీ నది *(మార్చి 00, 09, జూన్ 00, 03, 05)*
25. నర్మదా నది *(మార్చి 02, 03,05)*
26. తపతి నది *(మార్చి 08, అక్టోబర్ 99)*
27. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పరిపాలన కేంద్రం (సికింద్రాబాద్) *(జూన్ 06, 08, మార్చి 03, 09)*
28. చెన్నై – కోల్‌కతా రైలు మార్గం *(జూన్ 02)*

29. ముంబాయి – చెన్నై రైలు మార్గం *(జూన్ 04)*

30. కోల్‌కత్తా – చెన్నై *(మార్చి 01, 03, 07, 09, జూన్ 00, 03, 01, అక్టోబర్ 99)*

31. వారణాసి – కన్యాకుమారి *(మార్చి 05, 06, జూన్ 02, 04, 06)*

32. ముంబాయి – హైదరాబాదు / విజయవాడ *(జూన్ 01, 08, మార్చి 99, 08)*

33. కాండ్ల ఓడరేవు *(మార్చి 02, 05, జూన్ 01, 05, 06)*

34. కొచ్చిన్ ఓడరేవు *(మార్చి 00,03, జూన్ 03)*

35. విశాఖపట్టణం ఓడరేవు *(మార్చి 04, 07)*

36. కోల్‌కత్తా ఓడరేవు *(ఏప్రిల్ 08, జూన్ 08, మార్చి 07)*

37. ముంబాయి – హైదరాబాదు రైలు మార్గం *(జూన్ 03)*

38. ఆంధ్రప్రదేశ్‌లో మైకా లభించు ప్రాంతం (నెల్లూరు) *(మార్చి 01, జూన్ 01)*

39. ఆంధ్రప్రదేశ్‌లో బంగారం లభించు ప్రాంతం *(మార్చి 08)*

40. పులికాట్ సరస్సు *(మార్చి 04, జూన్ 02)*

*Prepared by*

**M. KISHORE**

S.A. (Social Studies)

Z.P. High School, MANDAPADU.